# TET_JULY_2024_ 2A _SOCIAL_EM&TM
# 19.10.2024_Afternoon_Session-2

1. The best method to find the relation between cause and effect
   1. Case study method
   2. Introspection method
   3. Observation method
   4. Experimental method

   కారణానికి, ఫలితానికి మధ్యన ఉన్న సంబంధాన్ని కనుక్కోడానికి ఉత్తమమైన పద్ధతి
   1. వ్యక్తి అధ్యయన పద్ధతి
   2. అంతః పరీక్షణ పద్ధతి
   3. పరిశీలన పద్ధతి
   4. ప్రయోగ పద్ధతి

2. The following is not related to 'Growth'
   1. Quantitative
   2. Measurable
   3. Qualitative
   4. Part of Development

   క్రింది వానిలో 'పెరుగుదలకు' సంబంధించనిది
   1. పరిమాణాత్మకం
   2. కొలవవచ్చు
   3. గుణాత్మకం
   4. వికాసంలో అంతర్భాగం

3. Emotional and Language developments depend up on Cognitive development is

1. development is the product of interaction
2. development follows an orderly sequence
3. developments are interdependent
4. development is a continuous process

సంజ్ఞానాత్మక వికాసంపై ఉద్వేగ, భాషా వికాసాలు ఆధారపడి ఉండడం అనేది

1. వికాసం పరస్పర చర్యల ఫలితం
2. వికాసం ఖచ్చితమైన నమూనాను అనుసరిస్తుంది.
3. వికాసాలు పరస్పర సంబంధంగా కొనసాగును.
4. వికాసం అవిచ్ఛిన్నంగా కొనసాగును.

4. Chromosomes are located at

1. RNA
2. Nucleus
3. Genes
4. DNA

క్రోమోజోమ్‌లు ఉండే స్థానం

1. RNA
2. కేంద్రకం
3. జన్యువులు
4. DNA

5. This is described as first social activity

1. Parallel play
2. Associative play
3. Social play
4. Solitary play

మొదటి సాంఘిక కృత్యంగా అభివర్ణించబడేది

1. సమాంతర క్రీడ
2. సంసర్గ క్రీడ
3. సాంఘిక క్రీడ
4. ఏకాంతర క్రీడ

6. Mental abilities to perform activities are called as

1. Operations
2. Schemata
3. Organisation
4. Accommodation

కృత్యాలను చేయగలిగే మానసిక సామర్థ్యాలను ఈ విధంగా పిలుస్తారు

1. ఆపరేషన్స్
2. స్కీమాటా
3. వ్యవస్థీకరణం
4. అనుగుణ్యత

7. The maximum cards used on a person in Thematic Apperception Test (TAT)

ఇతివృత్త గ్రాహ్యక పరీక్షలో (TAT) ఒక వ్యక్తిపై ఉపయోగించే గరిష్ఠ కార్డుల సంఖ్య

1. 30 + 1
2. 10 + 1
3. 20 + 1
4. 5 + 1

8. The following is caused by Frustration

1. Conflicts
2. Stress
3. Mall adjustment
4. Depression

కుంఠనం వల్ల ఏర్పడేవి

1. సంఘర్షణలు
2. ఒత్తిడి
3. విషమయోజనం
4. వ్యాకులత

9. Father of Intelligence scale

1. Terman
2. Binet
3. Stern
4. Simon

ప్రజ్ఞామాపక పితామహుడు

1. టెర్మన్
2. బినే
3. స్టెర్న్
4. సైమన్

10. Intelligence Quotient of a nine years old students, if he is able to complete the topics specified eight years old student only

9 సంవత్సరాల వయస్సు గల విద్యార్థి, 8 సంవత్సరాల వయస్సు గల విద్యార్థికి నిర్దేశించిన అంశాలనుమాత్రమే పూర్తి చేయగలిగిన అతని ప్రజ్ఞా లబ్ధి

1. 88.8
2. 112.5
3. 96
4. 80

11. The theory that emphasizes the importance of intrinsic motivation

1. Theory of Instruction
2. Socio Cultural theory
3. Cognitive theory
4. Operant Conditioning theory

అంతర్గత ప్రేరణకు ప్రాధాన్యతను ఇచ్చిన సిద్ధాంతం

1. బోధన సిద్ధాంతం
2. సాంఘిక, సాంస్కృతిక సిద్ధాంతం
3. సంజ్ఞానాత్మక సిద్ధాంతం
4. కార్యసాధక నిబంధన సిద్ధాంతం

12. According to the following, "imitation learning occurs through identification and internalization"

1. Bruner
2. Vygotsky
3. Bandura
4. Skinner

క్రింది వారిలో "తాదాత్మీకరణం మరియు అంతర్లీకరణం ద్వారా అనుకరణ అభ్యసన జరుగుతుందని పేర్కొన్న వారు

1. బ్రూనర్
2. వైగాట్స్కీ
3. బండూరా
4. స్కిన్నర్

13. The word 'Mnemonics' belongs to the following language

1. Greek
2. Latin
3. French
4. German

'న్యూమోనిక్స్' అనే పదం ఈ భాషకు చెందినది

1. గ్రీకు
2. లాటిన్
3. ఫ్రెంచ్
4. జర్మనీ

14. This is not the characteristic of 'perception'

1. Depends upon sensation
2. A process involving synthesis and analysis
3. Influenced only by intrinsic motivators.
4. Begins with the help of sensory organs

'ప్రత్యక్షము' యొక్క లక్షణం కానిది

1. సంవేదనలపై ఆధారపడి ఉంటుంది.
2. సంశ్లేషణపై, విశ్లేషణలతో కూడిన ప్రక్రియ
3. అంతర్గత ప్రేరకాలతో మాత్రమే ప్రభావితం అవుతుంది
4. జ్ఞానేంద్రియాల సహాయంతో ప్రారంభించవచ్చు

15. According to Pavlov, the dog salivates in response to the circular ring but does not salivate in response to the oval ring is

1. Higher order conditioning
2. Discrimination
3. Generalization
4. Spontaneous Recovery

'పావ్‌లోవ్ ప్రకారం, కుక్క వలయకార రింగ్‌కు లాలాజలం స్రవించి, అండాకార రింగ్‌కు లాలాజలం స్రవించకపోవడం అనేది

1. ఉన్నత క్రమ నిబంధనం
2. విచక్షణ నియమం
3. సాధారణీకరణం
4. అయత్న సిద్ధ స్వాస్థ్యం

16. According to Maslow, the desire for social hierarchy is

1. Need for Self Respect
2. Need for Love, Affection and Belongingness
3. Need for Self actualization
4. Need for safety

మాస్లో ప్రకారం సమాజంలో సామాజిక అంతస్తు ఉండాలనుకోవడం

1. ఆత్మగౌరవ అవసరం
2. ప్రేమ-వాత్సల్య అవసరం
3. ఆత్మసాఫల్య అవసరం
4. రక్షణ-భద్రత అవసరం

17. Motivation that is used to obtain rewards

1. Extrinsic motivation
2. Intrinsic motivation
3. Achievement motivation
4. Stimulus motivation

బహుమతులు పొందడం కోసం ఉపయోగపడే ప్రేరణ

1. బహిర్గత ప్రేరణ
2. అంతర్గత ప్రేరణ
3. సాధన ప్రేరణ
4. ఉద్దీపన ప్రేరణ

18. "In the office, boss scolded Raju for his negligence in work. As he cannot reply his boss, after coming home he showed his anger on his wife". This is an example for this defense mechanism.

1. Repression
2. Displacement
3. Rationalization
4. Withdrawal

"ఆఫీసులో రాజు పనిలో నిర్లక్ష్యం చూపినందుకు గాను, యజమాని రాజుని మందలించాడు. యజమానిని ఏమి అనలేక ఇంటికి వచ్చాక రాజు, తన భార్యమీద ఆ కోపాన్ని ప్రదర్శించాడు. ఇది ఈ రక్షకతంత్రంకు ఉదాహరణ

1. దమనం
2. విస్తాపనం
3. హేతుకీకరణం
4. ఉపసంహరణ

19. "The behavioural changes occurred as a result of illness fatigue or drugs are not considered as learning" is stated by

1. Kimble
2. Herbanhan
3. Gates
4. Hilgard

"జబ్బు, అలసట, మత్తు పదార్థాల వల్ల ఏర్పడే ప్రవర్తనా మార్పులు అభ్యసనం కాదు" అని చెప్పినది

1. కింబల్
2. హెర్బన్‌హాన్
3. గేట్స్
4. హిల్‌గార్డ్

20. Identify the incorrect pair

1. Cognitive domain - Synthesis
2. Affective domain - Responding
3. Psychomotor domain - Precision
4. Cognitive domain - Valuing

సరికాని జతను గుర్తించండి

1. జ్ఞానాకత్మక రంగం - సంశ్లేషణ
2. భావావేశరంగం - ప్రతిస్పందించడం
3. మానసిక చలనాత్మక రంగం - సునిశితత్వం
4. జ్ఞానాత్మక రంగం - విలువకట్టడం

21. One of the following is not related to Bruner's three modes of representation

1. Enactive
2. Iconic
3. Symbolic
4. Exploric

బ్రూనర్ త్రివిధ జ్ఞానంనకు సంబంధించనిది

1. కృత్యాత్మక
2. భావనాత్మక
3. ప్రతీకాత్మక
4. అన్వేషణాత్మక

22. Author of the book 'The problem child'

1. A.S. Neil
2. Makarenko
3. Montessori
4. Gijubhai

'ది ప్రాబ్లమ్ చైల్డ్' పుస్తక రచయిత

1. A.S. నీల్
2. మకరెంకో
3. మాంటిస్సోరీ
4. గిజుభాయి

23. This Article explains 'Sport' is a Fundamental Right to every child (According to UNCRC)

"క్రీడ" ప్రతి పిల్లవాడి ప్రాథమిక హక్కుగా పేర్కొనే ఆర్టికల్ (ఐక్యరాజ్యసమితి పిల్లల హక్కుల వేదిక ప్రకారం)

1. 29
2. 21
3. 31
4. 42

24. Expand RTI

RTI ను విస్తరించగా

1. Regional Teachers Institute
2. Right to Information
3. Right to Teaching Information
4. Right to Technical Information

25. The year of Mines Act for prohibits child labour

బాల కార్మికులను నిషేధించే గనుల చట్టం చేసిన సంవత్సరం

1. 1982
2. 2012
3. 1956
4. 1952

26. The section in the RTE-2009, that states Primary School should be established with in 1km radius is

ప్రాథమిక పాఠశాల 1కి.మీ. పరిధిలో ఏర్పాటు చేయాలని తెలియజేసే RTE-2009 చట్టంలోని సెక్షన్

1. 03
2. 06
3. 04
4. 02

27. Full form of e-KYC is

e-KYC పూర్తి రూపం

1. Electronic Know yours Customer
2. Electronic Know yours Class room
3. Electronic Know yours Computer
4. Electronic Know yours Certificates

28. ‘Conformity’ is

1. Photo editor
2. Video editor
3. Maths calculator
4. Revision tool

‘Conformity’ అనేది

1. ఫోట్ ఎడిటర్
2. వీడియో ఎడిటర్
3. గణిత కాలిక్యులేటర్
4. రివిజన్ టూల్

29. This among the following is related to Authoritarian leadership

1. There is no relation between the leader and members
2. Decisions are taken together
3. There will be no discipline
4. There will be no freedom to members

క్రింది వానిలో నిర్దేశిత నాయకత్వంకు చెందినది

1. నాయకునికి, సభ్యుల మధ్య సంబంధం ఉండదు
2. కలిసికట్టుగా నిర్ణయాలు తీసుకుంటారు
3. క్రమశిక్షణ ఉండదు
4. దీనిలో సభ్యులకు స్వేచ్ఛ ఉండదు

30. The main aim of ‘Balika Surksha’

1. Distribution of Cycles to Girl child
2. Providing training ‘Karate’ for self-protection
3. Providing nutritional support
4. Distribution of sanitary pads

“బాలికా సురక్ష” కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశం

1. బాలికలకు సైకిళ్ళు పంపిణీ
2. ఆత్మరక్షణ కొరకు ‘కరాటే’ నేర్పించడం
3. ప్రత్యేక పోషకాహారం అందించడం
4. శానిటరీ పాడ్‌లను అందించడం

31. జగ(త్ప్రసిద్ధమైన సంస్కృత పంచతం(త్రమును దూబగుంట నారాయణకవి అనువదించి, మాధవశర్మ వంశీయుడైన బసవ భూపాలునకంకితమిచ్చెను. ఈ కావ్యము ప్రపంచమునందలి ఎల్లభాషలలోనికి అనువదింపబడుటయే దీని అప్రతిమానప్రశస్తికి తార్కాణము. వీరి కాలమునందే పిల్లలమఱ్ఱి పినవీరభద్రుడు జైమినీ భారతం, శృంగారశాకుంతలం రచించెను. శృంగారశాకుంతలానికి కృతిభర్త సాళువ నరసింహరాయలు

పంచతంత్ర కావ్యానికి కృతిభర్త

1. దూబగుంట నారాయణకవి
2. మాధవవర్మ
3. బసవ భూపాలుడు
4. సాళువ నరసింహరాయలు

32. నీతి శతకములు సర్వజనహితకరములైన నీతులతో, దృష్టాంతములతో కూడినవై యుండును. భక్తి శతకములలో కవులకు తమ ఇలవేల్పులపై గల హార్దమైన భక్తి జాలువారుచుండును. వ్యాజస్తుతి శతకములు నిందా వ్యాజమున ఆయా దేవతల మహిమానుభావములను వర్ణించుచుండును. ఇట్టి వానికి భాగవతాది గ్రంథములలో నుదాహరణములు కానవచ్చును.

పై గద్యంలో ‘ఉదాహరణ’ అనే పదానికి సమానార్థకపదం

1. హితకం
2. దృష్టాంతం
3. హార్దము
4. వ్యాజస్తుతి

33. చదువని వాడజ్ఞుండగు
చదివిన సదసద్వివేక చతురత కలుగున్
చదువగ వలయును జనులకు
చదివించెద నార్యులొద్ద చదువుము తండ్రీ!

ప్రజలందరూ చదువుకోవాలి అన్న భావం పద్యంలో ఈ పాదంలో ఉంది.

1. 4వ పాదం
2. 3వ పాదం
3. 2వ పాదం
4. 1వ పాదం

34. నీళ్ళలోన మీను నెరిమాంస మాశించి
గాల మందు జిక్కు కరణి భువిని
ఆశ దగిలి నరుడు నారీతి చెడిపోవు
విశ్వదాభిరామ వినురవేమ

పై పద్యంలో మనిషిని వేమన దేనితో పోల్చాడు

1. చేప
2. గాలం
3. ఎర
4. మాంసం

35. వ్యావహారిక భాషలో రచించిన మొట్ట మొదటి నాటకం

1. మంజరీ మధుకరీయం
2. కీర్తి శేషులు
3. కన్యాశుల్కం
4. మణి కిరీటం

36. కిన్నెరసాని పాటలు వీరివి

1. నండూరి సుబ్బారావు
2. అడవి బాపిరాజు
3. దేవులపల్లి కృష్ణశాస్త్రి
4. విశ్వనాథ సత్యనారాయణ

37. 'సహానుభూతి' ఇతివృత్తంగా గల పాఠం

1. తీర్పు
2. త్రిజటస్వప్నం
3. మాటమహిమ
4. ధర్మనిర్ణయం

38. రచనలను కవులతో జతపరచండి.

| | | | |
|---|---|---|---|
| అ. | అల్పపీడనం | య. | బోనం నాగభూషణం |
| ఆ. | గాలిరంగు | ర. | రావి నూతల ప్రేమ కిషోర్ |
| ఇ. | శ్రమవద్గీత | ల. | దేవిప్రియ |
| ఈ. | కొత్తగాలి | వ. | పైడి తెరేష్ బాబు |

1. అ-వ, ఆ-ల, ఇ-ర, ఈ-య
2. అ-వ, ఆ-ర, ఇ-ల, ఈ-య
3. అ-వ, ఆ-య, ఇ-ర, ఈ-ల
4. అ-వ, ఆ-ల, ఇ-య, ఈ-ర

39. కింది వాటిలో రాళ్ళపల్లి అనంత కృష్ణశర్మ గారి బిరుదులు

అ. గానకళాసింధు

ఆ. సంగీత రత్నాకర

ఇ. అవధాన పంచానన

ఈ. సంగీత కళారత్న

1. అ, ఇ
2. అ, ఈ
3. ఆ, ఇ
4. ఇ, ఈ

40. సారనాథ్ బౌద్ధ క్షేత్రాలలో ముఖ్యమైనది. సారనాథ్ బౌద్ధక్షేత్రాలలో చూడదగినది. ఈ వాక్యాలకు సరైన సంయుక్త వాక్యం

1. సారనాథ్ బౌద్ధ క్షేత్రాలలో ముఖ్యమైనది కాదు కానీ చూడదగనిది.
2. ముఖ్యమైన బౌద్ధక్షేత్రాలలో సారనాథ్ చూడదగినదికాదు
3. సారనాథ్ బౌద్ధక్షేత్రాలలో తప్పక చూడదగినది
4. సారనాథ్ బౌద్ధక్షేత్రాలలో ముఖ్యమైనది మరియు చూడదగినది

41. కింది పద్యపాదాలను సరైన క్రమంలో అమర్చండి

అ. దీపమున్న యపుడె దిద్దుకోవలె నిల్లు

ఆ. కడచి పోయినట్టి క్షణము తిరిగిరాదు

ఇ. విలువ దెలిపి చదువు తెలుగు బిడ్డ

ఈ. కాలమూర కెపుడు గడపబోకు

1. ఆ, అ, ఈ, ఇ
2. అ, ఈ, ఆ, ఇ
3. ఆ, ఈ, అ, ఇ
4. ఈ, అ, ఆ, ఇ

42. కింది వాటిలో సరైన దానిని గుర్తించండి.

1. బడికి వెళ్తే పాఠాలు వినొచ్చు - క్త్వార్థకం
2. దిక్కులు చూస్తూ నడుస్తుంది - శత్రర్థకం
3. బడికి వెళ్ళి పాఠాలు విన్నది - తుమున్నర్థకం
4. ఫోను మాట్లాడుతూ వాహనం నడపకండి - చేదర్థకం

43. "ఫాలాక్షుడతి రౌద్ర పటిమ మీఱంగ
త్రిపురముల్ గాలిచి తీర్చిన యట్లు" విజృంభిస్తానన్నది

1. జయచంద్రుడు
2. మలిదేవుడు
3. బాలచంద్రుడు
4. మాధవవర్మ

44. "అయితే ఈ రూపాయిని గుణించి అణాలు చేయి" అని జానపదుని జాబు పాఠంలో రూపాయిని చెల్లి దగ్గరకు దొర్లించినది

1. రచయిత
2. తండ్రి
3. తమ్ముడు
4. తల్లి

45. 'సద్య' పదానికి అర్థం

1. చల్లని
2. తగ్గించి
3. వెంటనే
4. గౌరవం

46. ‘అశ్వము’ పదానికి పర్యాయపదాలు

1. ద్విపము, కరి
2. గుర్రము, తురగము
3. సృగాలము, జంబుకము
4. గోమాయువు, మర్కటము

47. మామిడిపూడి వేంకట రంగయ్య గారి “మారుతున్న సమాజం-నా జ్ఞాపకాలు” అనేది

1. వ్యాససంపుటి
2. ఆత్మకథ
3. యాత్రాచరిత్ర
4. ముఖాముఖి

48. “గోడ” పదానికి ప్రకృతి పదం

1. గునాదరం
2. గుణావర్తనం
3. కుడ్యము
4. గుణాదము

49. 'వివరం' పదానికి నానార్థాలు

1. ఇందీవరం, రంధ్రం
2. రంధ్రం, వివరణం
3. తామర, పుండరీకం
4. బెగ్గురు పక్షి, రంధ్రం

50. 'పారావారం' పదానికి వ్యుత్పత్త్యర్థం

1. అపారమైన తీరం గలది
2. ఉదకం దీనియందు ధరించబడును
3. ధరను ధరించునది
4. తొండం కలది

51. వికృతులకు మరొకపేరు

1. తత్సమాలు
2. ఆచ్ఛికాలు
3. తద్భవాలు
4. ప్రాకృతాలు

52. ముక్కున పైనము నడుచును
ప్రక్కన నోరుండు గాలి పారణ సేయున్
గ్రక్కున వేసిన కూయున్
మక్కువతో దీని దెలియ మనుజులుగలరే?

పై పొడుపు కథకు సమాధానం

1. మజ్జిగ కవ్వం
2. బొంగరం
3. ఆకాశం
4. అద్దం

53. 'విశాల రాజ్యానికి రాజు ఇంద్రసేనుడు' ఈ వాక్యంలోని 'ఇంద్రసేనుడు' పదం

1. విశేషణం
2. సర్వనామం
3. అవ్యయం
4. నామవాచకం

54. తెలుగుభాష యొక్క గొప్పతనాన్ని తెలిపే రచనలు చదవాలి. గీతగీసిన పదం ఏ విభక్తి ప్రత్యయం

1. షష్ఠీ
2. సప్తమీ
3. ప్రథమా
4. చతుర్థీ

55. రాజేశ్వరి చేసిన హితోపదేశం నాలో నూతనోత్సాహాన్ని పెంచింది. ఈ వాక్యంలో గుణసంధి జరిగిన పదాలు

1. హితోపదేశం, పెంచింది
2. నూతనోత్సాహం, చేసిన
3. రాజేశ్వరి, హితోపదేశం, నూతనోత్సాహం
4. రాజేశ్వరి, పెంచింది

56. "కట్టెదుట" పదానికి సరైన పద విభజన

1. కట్టెలు + ఎదుట
2. కడు + ఎదుట
3. కట్టి + ఎదుట
4. కడున్ + ఎదుట

57. పూర్వ పదార్థ ప్రాధాన్యం గల సమాస పదం

1. సీతాన్వేషణ
2. కావ్యానందం
3. ప్రతిదినం
4. పదవిజ్ఞానం

58. 'ఆక్షణమున పక్షివాహనుడు సాక్షాత్కరించి విపక్షులగు రాక్షసులను శిక్షించెను' ఈ వాక్యంలోని అలంకారం

1. లాటానుప్రాస
2. వృత్త్యనుప్రాస
3. ఛేకానుప్రాస
4. యమకం

59. 'ఉపమేయ ఉపమానాలకు అభేదం చెప్పడం'

1. రూపకాలంకారం
2. ఉపమాలంకారం
3. అతిశయోక్తి అలంకారం
4. ఉత్ప్రేక్షాలంకారం

60. మత్తేభ పద్యానికి సంబంధించిన సరైన వాక్యాలు

అ. ఇది ఉపజాతికి చెందిన పద్యం

ఆ. పద్యం మొత్తంలో ఇరవైనాలుగు త్ర్యక్షర గణాలుంటాయి

ఇ. పద్యపాదం ఆదిలో లఘువు, అంత్యంలో గురువు ఉంటాయి

ఈ. ప్రాస యతి చెల్లుతుంది

1. ఆ, ఇ
2. అ, ఆ
3. ఇ, ఈ
4. అ, ఇ

61. Neither the manager nor the employees ______ to blame for the delay.

Identify the correct option that fits the blank.

1. are
2. is
3. were been
4. was

62. Despite the evidence presented, he remained doubtful about the outcome of the trial.

Identify the antonym of ‘doubtful’ in the above context.

1. Skeptical
2. Uncertain
3. Convinced
4. Hesitant

63. I need to buy ____ new car.

Choose the best option that fits the blank.

1. a
2. an
3. the
4. No article is used

64. The following is NOT a feature of a main clause:

1. It can stand alone.
2. It expresses a complete thought.
3. It requires a subordinate clause.
4. It contains a subject and a verb.

65. Identify the grammatically correct sentence from the following:

    1. Each of the students have finished their homework.
    2. Each of the students has finished their homework.
    3. Each of the students have finished his or her homework.
    4. Each of the students has finished our homework.

66. Identify the grammatically correct sentence from the following:

    1. The children was playing outside all day.
    2. The children were playing outside all day.
    3. The children are being played outside all day.
    4. The children playing outside all day.

67. Reshma said to Priya, "Why are you sketching on the wall?"

    Identify the indirect speech of the sentence.

    1. Reshma asked Priya why was she sketching on the wall.
    2. Reshma asked Priya why had she been sketching on the wall
    3. Reshma asked Priya that why is she sketching on the wall.
    4. Reshma asked Priya why she was sketching on the wall.

68. In a report, conflicting data should be addressed in the following manner.

    1. Ignore it to avoid confusion
    2. Present it without explanation
    3. Explain the possible reasons for the discrepancies
    4. Alter the data to fit the conclusions

69. Identify the role of pacing in dialogue writing.

1. It affects how quickly the reader moves through the dialogue and can enhance tension or reveal relationships
2. It is not important in dialogue writing
3. It only affects the length of the dialogue
4. It determines the number of dialogue tags used

70. You hit the nail on the head with your analysis of the problem.

Identify the meaning of the expression 'hit the nail on the head' in the above context.

1. To be exactly right
2. To make a mistake
3. To avoid a problem
4. To guess randomly

71. Choose the sentence that refuses something:

1. I'll think about it.
2. No, I don't want to join the meeting.
3. Yes, that sounds great!
4. I'm sorry, but I agree.

72. Identify the language function in the following sentence:

Why don't we try a different approach?

1. Making a request
2. Suggesting
3. Criticising
4. Asking a question

73. “He finished his meal, then he cleared the table, and finally, he did the dishes.”

The purpose of the linker ‘then’ in the above sentence is:

1. Adversative
2. Additive
3. Sequential
4. Causal

74. Identify the function and purpose of the sentence:
"She can speak five languages fluently."

1. Asking for permission
2. Giving permission
3. Expressing ability
4. Indicating possibility

75. Identify the sentence that indicates 'possibility'.

1. He must join us for dinner as he promised.
2. He can join us for dinner anytime.
3. He has joined us for dinner .
4. He might join us for dinner if he finishes his work.

76. She discussed the project with her colleague.

Identify the meaning of ‘colleague’ in the above context.

1. A person with whom one works
2. A person who helps commit a crime
3. A person who represents a country
4. A person who entertains others

77. In the sentence "The complex problem confused him, so he looked confused as he tried to solve it," the word 'confused' functions as:

1. A verb; an adjective
2. An adjective; a verb
3. A noun; an adjective
4. A verb; a noun

78. In the sentence "We'll have to deal with the situation calmly, as it's a complicated deal," the word 'deal' functions as:

1. A noun; a verb
2. A verb; a noun
3. An adjective; a noun
4. A verb; an adverb

79. We ran out of milk, so I need to buy more.

Identify the meaning of the phrasal verb 'run out of' in the above context.

1. To win easily
2. To cause something to happen
3. To think of an idea
4. To deplete a supply of something

80. "I was <u>unhappy with</u> the movie's ending."

Identify the meaning of the underlined part.

1. disappointed at
2. envious of
3. conscious of
4. excited about

81. "We <u>appreciate</u> your help on the project."

Identify the meaning of the underlined part.

1. bored with
2. grateful for
3. scared of
4. furious about

82. The baby cried loudly, causing everyone to stop what they were doing and attend to its needs, whenever it was hungry or needed a diaper change.

The above sentence is:

1. Complex sentence
2. Compound sentence
3. Simple sentence
4. Compound and complex sentence

83. Identify the word with the correct spelling.

1. Definitely
2. Definately
3. Definetely
4. Definitley

84. The word “sunshine” is

1. Monosyllabic
2. Polysyllabic
3. Disyllabic
4. Trisyllabic

85. She emigrated to Canada in search of better job opportunities.

Identify the synonym of ‘emigrated’ in the above context.

1. Stayed
2. Settled
3. Relocated
4. Arrived

86. Identify the sentence that indicates an ongoing action:

1. She read a book last week.
2. They have read the book already.
3. He will read the book tomorrow.
4. I am reading a book right now.

87. Identify the sentence that indicates future time:

1. I am attending the conference now.
2. I attended the conference last year.
3. I have attended the conference before.
4. I will be attending the conference next week.

88. Identify the passive voice sentence:

1. The team played the match enthusiastically.
2. The match was played enthusiastically by the team.
3. Playing the match, the team showed enthusiasm.
4. Enthusiastically, the team played the match.

89. Read the following passage carefully.

As the rain poured down, Emma found comfort in her warm blanket and a good book. The sound of raindrops tapping against the window created a soothing backdrop to her cosy evening.

Identify how Emma felt during the rainy evening.

1. Excited
2. Anxious
3. Comfortable
4. Tired

90. Read the following passage carefully.

As the rain poured down, Emma found comfort in her warm blanket and a good book. The sound of raindrops tapping against the window created a soothing backdrop to her cosy evening.

How did Emma feel about the sound of the rain drops

1. Distracting
2. Soothing
3. Indifferent
4. Anxious

91. 'A light year' is a unit of

1. Distance
2. Time
3. Energy
4. Atmospheric pressure

'కాంతి సంవత్సరం' అనేది దీనికి ఒక ప్రమాణం

1. దూరం
2. కాలం
3. శక్తి
4. వాతావరణ పీడనం

92. In terms of area, the state that has the lowest forest cover in the country is

1. Arunachal Pradesh
2. Haryana
3. Madhya Pradesh
4. Goa

విస్తీర్ణపరంగా దేశంలో అత్యల్ప అటవీ ప్రాంతాన్ని కలిగి ఉన్న రాష్ట్రం

1. అరుణాచల్ ప్రదేశ్
2. హర్యాన
3. మధ్యప్రదేశ్
4. గోవా

93. The kings who were called as ‘Andhra Rajas’

1. Vijayanagara kings
2. Satavahanas
3. Kakatiya kings
4. Pandyas

‘ఆంధ్ర రాజులు’ గా పిలువబడిన రాజులు

1. విజయనగర రాజులు
2. శాతవాహనులు
3. కాకతీయ రాజులు
4. పాండ్యులు

94. The first Surveyor General of India was

1. George Everest
2. James Rennell
3. Lambton
4. Collin Mackenzie

మొదటి భారతీయ సర్వేయర్ జనరల్

1. జార్జ్ ఎవరెస్ట్
2. జేమ్స్ రెన్నెల్
3. లాంబ్టన్
4. కొలిన్ మెకంజీ

95. He was one of the person who took forward the 'Bhakti Movement' in Maharashtra

1. Samardha Ramadas
2. Basaveswara
3. Kabir
4. Mirabai

మహారాష్ట్రలో 'భక్తి ఉద్యమాన్ని' ముందుకు తీసుకువెళ్ళిన వారిలో వీరు ఒకరు

1. సమర్థరామదాసు
2. బసవేశ్వరుడు
3. కబీర్
4. మీరాబాయి

96. The 'Jizya tax' was first introduced by

1. Akbar
2. Qutb-ud-din aibak
3. Aurangzeb
4. Feroz shah

'జిజియా పన్ను' ను మొదటిగా ప్రవేశపెట్టిన వారు

1. అక్బర్
2. కుతుబుద్దీన్ ఐబక్
3. ఔరంగజేబు
4. ఫిరోజ్ షా

97. These people should follow the 'Kerb Drill' method while crossing the road

1. Senior citizens
2. Disabled people
3. Children
4. Public Representatives

రోడ్డు దాటునప్పుడు 'కెర్బ్ డ్రిల్' పద్ధతిని అనుసరించాల్సిన వారు

1. వృద్ధులు
2. వికలాంగులు
3. చిన్న పిల్లలు
4. ప్రజా ప్రతినిధులు

98. 'National Consumers Day' in India is celebrated on

1. 17th August
2. 17th July
3. 24th September
4. 24th December

భారతదేశంలో 'జాతీయ వినియోగదారుల దినోత్సవం' జరుపుకునే రోజు

1. ఆగష్టు 17
2. జూలై 17
3. సెప్టెంబర్ 24
4. డిసెంబర్ 24

99. 66½° North latitude is called as

1. Arctic Circle
2. Tropic of Cancer
3. Tropic of Capricorn
4. Antarctic Circle

66½° ఉత్తర అక్షాంశాన్ని ఈవిధంగా పిలుస్తారు

1. ఆర్కిటిక్ వలయం
2. కర్కాట రేఖ
3. మకర రేఖ
4. అంటార్కిటిక్ వలయం

100. The popular harbour in Harappan civilization was

1. Motupalli
2. Lothal
3. Calicut
4. Poompuhar

హరప్పా నాగరికతలో ప్రసిద్ధ ఓడరేవు

1. మోటుపల్లి
2. లోథాల్
3. కాలికట్
4. పూంపుహార్

101. The ‘Egyptian civilization’ flourished on the river bank of

1. Indus
2. Tigris
3. Nile
4. Euphrates

‘ఈజిప్టు నాగరికత’ ఈ నది ఒడ్డున అభివృద్ధి చెందింది.

1. సింధూ
2. టైగ్రిస్
3. నైలు
4. యూఫ్రటీస్

102. The time taken by Venus to orbit the Sun

1. 88 days
2. 255 days
3. 687 days
4. 164 days

శుక్రుడు సూర్యుని చుట్టూ తిరుగుటకు పట్టే కాలం

1. 88 రోజులు
2. 255 రోజులు
3. 687 రోజులు
4. 164 రోజులు

103. The major factor of soil formation is

1. Topography
2. The nature of the parent rock and climatic factors
3. Role of organic material
4. Time taken for the composition

నేలలు ఏర్పడడానికి ప్రధాన కారకం

1. స్థలాకృతి
2. మాతృశిలల స్వభావం, వాతావరణం
3. సేంద్రీయ పదార్థం యొక్క పాత్ర
4. నేల ఏర్పడడానికి పట్టిన సమయం

104. This among the following is not a Tertiary activity

1. Trade
2. Banking
3. Mining
4. Insurance

ఈ క్రింది వానిలో తృతీయ కార్యకలాపం కానిది

1. వాణిజ్యం
2. బ్యాంకింగ్
3. గనుల త్రవ్వకం
4. భీమా

105. It is an important textile centre in Japan, also known as the 'Manchester of Japan'

1. Tokyo
2. Yokohama
3. Osaka
4. Kyoto

' మాంచెస్టర్ ఆఫ్ జపాన్' అని కూడా పిలువబడే జపాన్‌లోని ఒక ప్రముఖ వస్త్ర తయారీ కేంద్రం

1. టోక్యో
2. యోకోహామా
3. ఒసాకా
4. క్యోటో

106. The British ultimately achieved victory over Mysore in

1. Battle of Buxar
2. Third Battle of Panipat
3. Third Mysore War
4. Fourth Mysore War

బ్రిటీష్ వారు మైసూర్ మీద విజయం అంతిమంగా ఈ యుద్ధంలో సాధించారు.

1. బక్సార్ యుద్ధం
2. మూడవ పానిపట్టు యుద్ధం
3. మూడవ మైసూరు యుద్ధం
4. నాల్గవ మైసూరు యుద్ధం

107. Indigo cultivation in 'St. Domingue' in the Caribbean Islands was started by

1. The French
2. The English
3. The Dutch
4. The Spanish

కరేబియన్ దీవులలోని 'సెయింట్ డొమింగో' లో నీలిమందు పంటను పండించడం ప్రారంభించినవారు

1. ఫ్రెంచివారు
2. ఇంగ్లీషు వారు
3. డచ్చి వారు
4. స్పానిష్ వారు

108. The person who declared himself as a Governor under Mughal emperor Bahadur Shah Zafar during the 1857 mutiny was

1. Tantia Tope
2. Nana Saheb
3. Jhansi Lakshmibai
4. Mangal Pandey

1857 తిరుగుబాటు సమయంలో మొఘల్ చక్రవర్తి బహదూర్‌షా జాఫర్ అజమాయిషీలో పని చేసే గవర్నరుగా తనను తాను ప్రకటించుకున్న వారు

1. తాంతియా తోపే
2. నానా సాహెబ్
3. ఝాన్సీ లక్ష్మీబాయి
4. మంగళ్ పాండే

109. Identify the correct aspects related to Diversity in lifestyles of Andhra Pradesh

a) People living in the plains depend on Agriculture

b) Fishing is the main occupation for people living in the coastal area

c) Basket weaving, pig rearing, work in poultry etc are the non-farming activities in plains

d) Charcoal batti, making of cement bricks are carried out in the mountainous regions

ఆంధ్రప్రదేశ్‌లోని జీవన వైవిధ్యతకు సంబంధించి సరైన అంశాలను గుర్తించండి.

a) మైదానాలలో ఉండే ప్రజలు ప్రధానంగా వ్యవసాయం మీద ఆధార పడతారు.

b) కోస్తా తీర ప్రాంతాలలోని ప్రజలకు చేపలు పట్టడం ప్రధాన వృత్తి

c) బుట్టలు అల్లడం, పందుల పెంపకం, కోళ్ళ ఫారాలలో పని చేయడం అనేవి మైదాన ప్రాంతాలలోని వ్యవసాయేతర కార్యకలాపాలు

d) బొగ్గు కాల్చడం, సిమెంట్ ఇటుకల తయారీలను పర్వత ప్రాంతాలలో చేపడతారు.

1. a, b, d
2. b, c, d
3. a, b, c
4. a, c, d

110. The vedic texts are considered as a foundation for the following

1. Indian Cousine
2. Indian Philosophy and Yoga
3. Indian Arts and Crafts
4. Indian Architecture

వేదాలు ఈ క్రింది విషయాలకు పునాదిగా భావిస్తారు.

1. భారతీయ వంటకాలు
2. భారతీయ తత్వం మరియు యోగా
3. భారతీయ కళలు, చేతి వృత్తులు
4. భారతీయ వాస్తు శిల్పం

111. Identify the group of islands located to the south of the Lakshadweep Islands

1. Andaman Islands
2. Nicobar Islands
3. Sri lanka
4. Maldives

లక్షద్వీప్‌కి దక్షిణంగా ఉన్న ద్వీప సముదాయాన్ని గుర్తించండి.

1. అండమాన్ ద్వీపాలు
2. నికోబార్ ద్వీపాలు
3. శ్రీలంక
4. మాల్దీవులు

112. The river Narmada has its source at

1. Satpura
2. Amarkantak
3. Brahmagiri
4. Slopes of Western Ghats

నర్మదా నది యొక్క జన్మస్థలం

1. సాత్పూరా
2. అమర్‌కంటక్
3. బ్రహ్మగిరి
4. పశ్చిమకనుమల వాలు

113. Identify the correct statement that distinguishes between flora and fauna

a) Flora refers to plants, fauna refers to animals
b) Flora refers to animals, fauna refers to plants
c) Flora includes all living organisms, fauna includes only plants

1. a only
2. b only
3. c only
4. a and c

ఫ్లోరా మరియు ఫానా మధ్య వ్యత్యాసాన్ని తెలియజేసే సరైన వాక్యాన్ని గుర్తించండి.

A) ఫ్లోరా అంటే మొక్కలు, ఫానా అంటే జంతువులు
B) ఫ్లోరా అంటే జంతువులు, ఫానా అంటే మొక్కలు
C) ఫ్లోరా అంటే అన్ని జీవులు అని, ఫానా అంటే కేవలం మొక్కలు మాత్రమే

1. a మాత్రమే
2. b మాత్రమే
3. c మాత్రమే
4. a మరియు c

114. This transforms a population into 'human capital'

1. High birth rate
2. Investment in education, training and medical care
3. High consumption of resources
4. High unemployment rate

ఇది జనాభాను 'మానవ మూలధనం'గా మారుస్తుంది.

1. అధిక జననాల రేటు
2. విద్య, శిక్షణ, వైద్య సంరక్షణలో పెట్టుబడి
3. వనరుల అధిక వినియోగం
4. అధిక నిరుద్యోగ రేటు

115. The two famous teachers belonged to the Ganas were

1. Ashoka and Buddha
2. Buddha and Mahavira
3. Kautilya and Kalidasa
4. Mahavira and Samudragupta

గణాలకు చెందిన ఇద్దరు ప్రసిద్ధ బోధకులు

1. అశోకుడు, బుద్ధుడు
2. బుద్ధుడు, మహావీరుడు
3. కౌటిల్యుడు, కాళిదాసు
4. మహావీరుడు, సముద్రగుప్తుడు

116. The following is not the function of the Grama Panchayat

1. Construction and maintenance of water sources
2. Levying and collecting local taxes
3. Approves the panchayat plans and allocates the funds
4. Executing government schemes

క్రింది వానిలో గ్రామ పంచాయితీ విధి కానిది

1. నీటివనరుల నిర్మాణం, నిర్వహణ
2. స్థానిక పన్నులు విధించుట, వసూలు చేయుట
3. పంచాయితీల ప్రణాళికలను ఆమోదించి నిధులు కేటాయించడం
4. ప్రభుత్వ పథకాలను అమలు చేయడం

117. The Primary purpose of the question hour in the Parliament of India is

1. To debate new laws
2. To discuss international relations
3. To elicit information about the working of the government
4. To prepare the Parliament's annual budget

భారత పార్లమెంటులో ప్రశ్నోత్తర సమయం యొక్క ప్రధాన ఉద్దేశ్యం

1. కొత్త చట్టాలను చర్చించుట
2. అంతర్జాతీయ సంబంధాలను చర్చించుట
3. ప్రభుత్వ పనితీరుకు సంబంధించిన సమాచారాన్ని పొందుట
4. పార్లమెంటు వార్షిక బడ్జెట్‌ను తయారు చేయుట

118. If people think that a law passed by the Parliament is unfair, they can respond in the following way

1. Can't do anything, they must follow the law
2. They can express their concerns and approach the court
3. They can ignore the law
4. They cannot hold public meetings against to concerned law

పార్లమెంటు ఆమోదించిన చట్టం అన్యాయంగా ఉందని ప్రజలు భావిస్తే వారు ఈ క్రింది విధంగా స్పందించవచ్చు

1. ఏమీ చేయలేరు, చట్టాన్ని అనుసరించవలసిందే
2. వారు తమ అభిప్రాయాన్ని వ్యక్త పరచవచ్చు మరియు కోర్టును ఆశ్రయించవచ్చు.
3. వారు చట్టాన్ని అనుసరించకపోవచ్చు
4. చట్టానికి వ్యతిరేకంగా బహిరంగ సభలను నిర్వహించలేరు.

119. The main purpose of the Scheduled Castes and the Scheduled Tribes (Prevention of Atrocities) Act, 1989 is

1. To promote education for Dalits and Tribal groups
2. To prevent violence and discrimination against Dalits and Tribal groups
3. To provide financial aid to Dalits and Tribal groups
4. To increase political representation for Dalits and Tribal groups

షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగలు (అత్యాచార నివారణా) చట్టం 1989 ప్రధాన ఉద్దేశ్యం

1. దళితుల, ఆదివాసీల విద్యను ప్రోత్సహించుట
2. దళితుల, ఆదివాసీలపై హింస, వివక్షను నివారించుట
3. దళితులకు, ఆదివాసీలకు ఆర్థిక సహాయం అందించుట
4. దళితులకు, ఆదివాసీలకు రాజకీయ ప్రాతినిధ్యం పెంచుట

120. The ideas of liberty and democratic rights were the most important legacy of this revolution

1. Bloodless Revolution
2. French Revolution
3. American Revolution
4. Russian Revolution

స్వేచ్ఛ, ప్రజాస్వామ్య హక్కుల ఆలోచనలు ఈ విప్లవం ద్వారా సంక్రమించిన అత్యంత ముఖ్యమైన వారసత్వాలు

1. రక్తపాత రహిత విప్లవం
2. ఫ్రెంచి విప్లవం
3. అమెరికన్ విప్లవం
4. రష్యన్ విప్లవం

121. "South Africans never give up on the belief in goodness, that they cherish that faith in human beings is the cornerstone of our democracy" opined by

1. Mahatma Gandhi
2. Dr. B.R. Ambedkar
3. Nelson Mandela
4. Martin Luther King

"దక్షిణాఫ్రికా ప్రజలు మంచితనం పై తమ నమ్మకాన్ని ఎప్పటికీ వదిలిపెట్టరు, మానవులపై వారికి గల ఈ విశ్వాసం మన ప్రజాస్వామ్యానికి మూల స్థంభం" అని అభిప్రాయ పడిన వారు.

1. మహాత్మాగాంధి
2. డా॥ బి.ఆర్. అంబేద్కర్
3. నెల్సన్ మండేలా
4. మార్టిన్ లూథర్ కింగ్

122. A candidate who uses temple to election campaign even if he wins the election, the following Consequences will occur

1. The fine will be imposed on them
2. Their election can be rejected by the court
3. They will be banned from the next elections
4. They will have to re-campaign in that area

ఎన్నికల ప్రచారానికి దేవాలయాన్ని ఉపయోగించిన అభ్యర్థి ఎన్నికల్లో గెలిచినప్పటికీ దాని పరిణామం ఈవిధంగా ఉంటుంది.

1. వారికి జరిమానా విధించబడుతుంది.
2. వారి ఎన్నికను కోర్టు రద్దు చేయవచ్చును.
3. తర్వాత జరిగే ఎన్నికల నుండి వారిపై నిషేధం విధించబడుతుంది.
4. వారు ఆ ప్రాంతంలో మళ్ళీ ప్రచారం చేయవలసి ఉంటుంది.

123. GDP records the market value of

1. all final goods and services produced
2. all public goods and serviced produced
3. all intermediate goods and services produced
4. all private goods and services produced

GDP వీటి మార్కెట్ విలువను నమోదు చేస్తుంది.

1. ఉత్పత్తి అయిన అన్ని అంత్య వస్తుసేవలు
2. ఉత్పత్తి అయిన అన్ని పబ్లిక్ వస్తుసేవలు
3. ఉత్పత్తి అయిన అన్ని మాధ్యమిక వస్తుసేవలు
4. ఉత్పత్తి అయిన అన్ని ప్రైవేటు వస్తుసేవలు

124. The ‘Climographs’ do not show the following

1. Maximum temperature
2. Atmospheric pressure
3. Minimum temperature
4. Rainfall

‘క్లైమోగ్రాఫ్‌లు’ క్రింది దానిని చూపించవు.

1. అత్యధిక ఉష్ణోగ్రత
2. వాతావరణ పీడనం
3. అత్యల్ప ఉష్ణోగ్రత
4. వర్షపాతం

125. It is not a part of the Himalayan River system

1. The Indus
2. The Brahmaputra
3. The Mahanadi
4. The Ganga

హిమాలయ నదీ వ్యవస్థలో భాగం కానిది

1. సింధూ
2. బ్రహ్మపుత్ర
3. మహానది
4. గంగా

126. This does not change the size of the population of a country

1. Births
2. Deaths
3. International migration
4. Internal migration

ఇది దేశ జనాభా పరిమాణాన్ని మార్చదు

1. జననాలు
2. మరణాలు
3. అంతర్జాతీయ వలస
4. అంతర్గత వలస

127. The Munda and the Santhal men migrate to work in mining sites in

1. Odisha
2. Maharashtra
3. Kerala
4. West Bengal

ముండ, సంతాల్ జాతి పురుషులు ఈ రాష్ట్రంలోని గనులలో పని చేయడానికి వలస వెళతారు.

1. ఒడిశా
2. మహారాష్ట్ర
3. కేరళ
4. పశ్చిమ బెంగాల్

128. These two institutions are referred as 'World Bank'

1. IBRD and IMF
2. IBRD and IDA
3. IDA and IMF
4. IMF and WTO

ఈ రెండు సంస్థలను 'ప్రపంచ బ్యాంకు' గా వ్యవహరిస్తారు.

1. IBRD మరియు IMF
2. IBRD మరియు IDA
3. IDA మరియు IMF
4. IMF మరియు WTO

129. An important way for people to access food grains as part of food security in India is

1. Anganwadis
2. Mid-Day Meal Scheme
3. Ration shops
4. Grocery stores

భారతదేశంలో ఆహార భద్రతలో భాగంగా ప్రజలు ఆహార ధాన్యాలను పొందేందుకు ఒక ముఖ్యమైన మార్గం

1. అంగన్‌వాడీలు
2. మధ్యాహ్న భోజన పథకం
3. చౌకధరల దుకాణాలు
4. కిరాణా దుకాణాలు

130. The ‘Alternate Public Distribution System’ (PDS) was initiated by community groups in

1. Kerala
2. Tamilnadu
3. Punjab
4. Telangana

ఈ రాష్ట్రంలో ప్రజా బృందాలు ‘ప్రత్యామ్నాయ ప్రజా పంపిణీ వ్యవస్థ’ను ప్రారంభించాయి.

1. కేరళ
2. తమిళనాడు
3. పంజాబ్
4. తెలంగాణా

131. The nations that were not invited to become members in ‘the League of Nations’ at the time of its formation.

1. Germany, Russia
2. England, France
3. China, Japan
4. France, Italy

‘నానాజాతి సమితి’ ఏర్పడిన సమయంలో దానిలో సభ్యులు కావడానికి ఆహ్వానించబడని దేశాలు

1. జర్మనీ, రష్యా
2. ఇంగ్లాండ్, ఫ్రాన్స్
3. చైనా, జపాన్
4. ఫ్రాన్స్, ఇటలీ

132. This was not in the main long term causes which led to the First World War

1. Imperialism
2. Aggressive nationalism
3. The murder of Austrian Prince
4. Secret alliances

మొదటి ప్రపంచ యుద్ధానికి దారితీసిన ప్రధాన దీర్ఘకాలిక కారణాలలో లేనిది

1. సామ్రాజ్యవాదం
2. దురహంకారపూరిత జాతీయవాదం
3. ఆస్ట్రియన్ యువరాజు హత్య
4. రహస్య ఒప్పందాలు

133. He laid the way for planned economic development in Russia with Five Year Plans

1. Lenin
2. Stalin
3. Nikita Khrushchev
4. Malenkov

రష్యాలో పంచవర్ష ప్రణాళికలతో ప్రణాళికాబద్ధ ఆర్థికాభివృద్ధికి దారి చూపిన వారు

1. లెనిన్
2. స్టాలిన్
3. నికితా కృశ్చేవ్
4. మలెన్‌కోవ్

134. The Indian National leader who appealed to Hitler to prevent the World War was

1. Sardar Vallabhbhai Patel
2. Jawaharlal Nehru
3. Subhash Chandrabose
4. Mahatma Gandhi

ప్రపంచ యుద్ధ నివారణకై హిట్లర్‌కి విన్నపం చేసిన భారత జాతీయ నాయకుడు

1. సర్దార్ వల్లభాయ్ పటేల్
2. జవహర్‌లాల్ నెహ్రూ
3. సుభాష్ చంద్రబోస్
4. మహాత్మాగాంధీ

135. The reason behind the Draft Constitution being presented before the public for eight months was

1. Constituent Assembly waited for proper time
2. The British did not give the permission
3. Constituent Assembly waited for public reactions
4. To take other leaders opinion

ముసాయిదా రాజ్యాంగాన్ని ఎనిమిది నెలల పాటు ప్రజల ముందు ఉంచటానికి గల కారణం

1. రాజ్యాంగ సభ సరియైన సమయం కొరకు వేచియుండుట
2. బ్రిటీష్ వారు అనుమతినివ్వక పోవడం
3. రాజ్యాంగ సభ ప్రజల స్పందనల కొరకై వేచియుండుట
4. ఇతర నాయకుల అభిప్రాయ సేకరణ కొరకు

136. The Governor of a state can recommend to the President for the dismissal of a state government as per this Article of the Indian Constitution

1. Article 356
2. Article 360
3. Article 355
4. Article 352

భారత రాజ్యాంగంలోని ఈ అధికరణం ప్రకారం గవర్నర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని తొలగించమని రాష్ట్రపతికి సిఫారసు చేయవచ్చు.

1. 356వ ఆర్టికల్
2. 360వ ఆర్టికల్
3. 355వ ఆర్టికల్
4. 352వ ఆర్టికల్

137. A war fought between two blocks through propaganda and words after Second World War is called

1. the Cyber War
2. the Cold War
3. the Tactical War
4. the Civil War

రెండవ ప్రపంచ యుద్ధం తరువాత మాటలు, ప్రచారం ద్వారా రెండు శిబిరాల మధ్య జరిగిన యుద్ధం

1. సైబర్ యుద్ధం
2. ప్రచ్ఛన్న యుద్ధం
3. వ్యూహాత్మక యుద్ధం
4. అంతర్యుద్ధం

138. The Union Carbide factory which caused for Bhopal Gas Disaster was mainly belonged to this country.

1. Russia
2. France
3. Germany
4. America

భోపాల్ గ్యాస్ దుర్ఘటనకు కారణమైన యూనియన్ కార్బైడ్ కంపెనీ ప్రధానంగా ఈ దేశానికి చెందినది

1. రష్యా
2. ఫ్రాన్స్
3. జర్మనీ
4. అమెరికా

139. According to the 1986 National Education Policy, the following is not one of the ten fundamental elements included in the social science education framework

1. The culture and traditions of our country
2. Equality, Democracy, Socialism, Secularism
3. Gender equality
4. Developing technological outlook

1986 జాతీయ విద్యా విధానం ప్రకారం సాంఘికశాస్త్ర విద్యా ప్రణాళికలో పొందుపరిచిన 10 మౌలిక అంశాలలో లేనిది.

1. మన దేశ సంస్కృతి సాంప్రదాయాలు
2. సమానత్వం, ప్రజాస్వామ్యం, సామ్యవాదం, లౌకికతత్వం
3. స్త్రీ పురుష సమానత్వం
4. సాంకేతిక దృక్పధాన్ని పెంపొందించడం

140. Primary sources for the new textbook design

a) National Curriculum Framework – 2005

b) National Education Policy – 2020

c) Right to Education Act – 2009

d) A.P. State Curriculum Framework – 2011

నూతన పాఠ్యపుస్తక రూపకల్పనకు ప్రధాన ఆధారాలు

a) జాతీయ విద్యా ప్రణాళికా చట్రం - 2005

b) జాతీయ విద్యా విధానం - 2020

c) విద్యా హక్కు చట్టం - 2009

d) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యా ప్రణాళికా చట్రం - 2011

1. a, b & c
2. a, b & d
3. b, c & d
4. a, c & d

141. The following knowledge is also necessary along with Indian history for students to understand why foreign invasions occurred from the North Western direction

1. The political history of India
2. Geographical knowledge of India
3. Economic policies of the invasions
4. Ancient Indian cultural practices

విదేశీ దండయాత్రలు వాయవ్య దిక్కు నుండి ఎందుకు జరిగాయి అనే విషయాన్ని విద్యార్థి అవగాహన చేసుకోవాలంటే భారతదేశ చరిత్రతో పాటు ఈ పరిజ్ఞానం కూడా అవసరం.

1. భారతదేశ రాజకీయ చరిత్ర
2. భారతదేశ భౌగోళిక పరిజ్ఞానం
3. దండయాత్రల ఆర్థిక విధానాలు
4. ప్రాచీన భారతదేశ సాంస్కృతిక ఆచారాలు

142. This enhances student's critical thinking, creativity and problem – solving abilities

1. Assignments
2. Brain storming
3. Role play
4. Cooperative learning

ఇది విద్యార్థుల్లో ఆలోచనా ప్రతిభను, సృజనాత్మకతను సమస్యా పరిష్కార సామర్థ్యాన్ని పెంపొందిస్తుంది.

1. నియోజనాలు
2. మేథోమథనం
3. పాత్రపోషణ
4. సహకార అభ్యసనం

143. Identify the mismatched pair

| | | | |
|---|---|---|---|
| 1. | Observing the picture and discuss | – | Conceptual Understanding |
| 2. | Reading a map | – | Mapping skill |
| 3. | Creating a table from a graph | – | Information skill |
| 4. | Respecting other's opinions | – | Reflection on contemporary issues and questioning |

సరికాని జతను గుర్తించండి.

| | | | |
|---|---|---|---|
| 1. | చిత్రాన్ని పరిశీలించి చర్చించడం | – | విషయావగాహన |
| 2. | మ్యాప్‌ను చదవడం | – | పట నైపుణ్యం |
| 3. | గ్రాఫ్ నుంచి పట్టిక తయారు చేయడం | – | సమాచార సేకరణ నైపుణ్యం |
| 4. | ఇతరుల అభిప్రాయాలను గౌరవించడం | – | సమకాలీన అంశాల పై ప్రతిస్పందన మరియు ప్రశ్నించుట |

144. The following institution strives to bring qualitative improvement in teacher education

ఉపాధ్యాయ విద్యలో గుణాత్మక అభివృద్ధి తీసుకురావడానికి ఈ క్రింది సంస్థ కృషి చేస్తుంది.

1. NCERT
2. NCTE
3. SCERT
4. UNICEF

145. Coin collection is a

1. Skill
2. Interest
3. Attitude
4. Knowledge

నాణాల సేకరణ అనేది

1. నైపుణ్యం
2. అభిరుచి
3. వైఖరి
4. జ్ఞానం

146. “Distinguish between agro based and mineral based industries. ”
 - This question comes under this skill.

1. Knowledge
2. Understanding
3. Application
4. Appreciation

“వ్యవసాయ ఆధారిత, ఖనిజాధారిత పరిశ్రమల మధ్య బేధాలు గుర్తించండి.” - ఈ ప్రశ్న ఈ నైపుణ్యం కిందికి వస్తుంది.

1. జ్ఞానం
2. అవగాహన
3. వినియోగము
4. ప్రశంస

147. Find out the differences between the life style of farmers in the USA and India on the basis of pictures collected from magazines, books, newspapers and the internet. This question develops the following skills among the students.

a) Conceptual Understanding

b) Information Skill

c) Reflection on Contemporary Issues and Questioning

d) Appreciation and Sensitivity

పత్రికలు, పుస్తకాలు, వార్తా పత్రికలు, అంతర్జాలం నుండి సేకరించిన చిత్రాల ఆధారంగా భారతదేశం మరియు అమెరికా రైతుల జీవనశైలి మధ్య వ్యత్యాసాన్ని కనుగొనండి. - ఈ ప్రశ్న విద్యార్థుల్లో ఈ క్రింది నైపుణ్యాన్ని పెంపొందిస్తుంది.

a) విషయావగాహన

b) సమాచార నైపుణ్యం

c) సమకాలీన అంశాల పై ప్రతిస్పందన, ప్రశ్నించుట

d) ప్రశంస, సున్నితత్వం

1. a, b
2. a, b & c
3. a, c & d
4. a, b & d

148. According to the Collaborative Learning Approach in social science, identify the correct processes that play a key role in children's learning

a) Questioning

b) Sharing mutual thoughts

c) Continuous exploration

d) Memorization

సాంఘికశాస్త్రంలో భాగస్వామ్య అభ్యసన విధానం ప్రకారం పిల్లలు నేర్చుకోవడంలో ముఖ్య పాత్రను పోషించే ప్రక్రియలలో సరియైన వాటిని గుర్తించండి.

a) ప్రశ్నించడం

b) పరస్పర భావాలను పంచుకోవడం

c) నిరంతర అన్వేషణ

d) కంఠస్థం చేయడం

1. a & b
2. b & c
3. a, b, c , d
4. a, b, c

149. The non-characteristic of Three Dimensional Teaching aids is

1. Length
2. Width
3. Height
4. Size

త్రిపార్శ్వ బోధనోపకరణాలు లక్షణం కానిది

1. పొడవు
2. వెడల్పు
3. ఎత్తు
4. పరిమాణం

150. The following activity is an example of field work in social science teaching.

1. Conducting interviews with local community members
2. Writing a report on historical events
3. Watching a documentary about Indian politics
4. Visit the Parliament and observe Lok Sabha sessions directly.

ఈ క్రింది కార్యకలాపం సాంఘికశాస్త్ర బోధనలో క్షేత్ర కృత్యమునకు ఉదాహరణ

1. స్థానిక సమాజ సభ్యులతో ఇంటర్వ్యూలు నిర్వహించడం.
2. చారిత్రక సంఘటనలపై నివేదిక రాయడం.
3. భారత రాజకీయాలపై డాక్యుమెంటరీ చూడడం.
4. పార్లమెంట్‌ను సందర్శించి లోక్‌సభ సమావేశాలను ప్రత్యక్షంగా పరిశీలించడం